కథ


# కంఠశోష... కవరు పేజీ

మనవరాలు అనూహ్య తెలుగు పాఠం చదువుతూంటే మెలకువొచ్చింది పరంధామయ్యకి. పరంధామయ్య మరోసారి తిట్టుకొన్నాడు ఆ పుస్తకాన్ని తయారుచేసిన వ్యక్తిని, ఆ సంపాదక వర్గాన్ని. అందులో చాలా మంది తనకి తెల్సు.

అందరూ పెద్దవాళ్ళే కానీ ఏ గ్రంథభాగాలని ఎనిమిదో తరగతి పాఠ్యపుస్తకంలో పెట్టాలో తెలియదు. ఇది మొదటిసారి కాదు. అనూహ్య చదివినప్పుడల్లా తను తిట్టుకొంటూనే వుంటాడు. కానీ ఏం లాభం తనింతవరకూ పత్రికాముఖంగానైనా ఆ విషయాన్ని వెల్లడించలేదు. ఆ తయారుచేసిన మనిషినిగానీ, ఆ సంపాదకవర్గం కానీ తను సర్వీస్‌లో ఉండగా తారసపడలేదు. తారసపడినా తనేం చెయ్యలేడన్న విషయం తనకు తెల్సినా, దానిని మనసులో దాచుకొన్నాడు.

ఆ పాఠాలకి మెలకువొచ్చిన తనకు మరి నిద్ర పడుతుందన్న నమ్మకం లేదు. ఆలోచనలో పడిపోయాడు పరంధామయ్య. తన జీవితాశయంగా మారిపోయింది ఒక్క తెలుగు పుస్తకాన్ని తెలుగు ఎకాడమీ కోసం వ్రాయాలన్నది.

ఎందుకంటే అసలు ఆ వయసులో పిల్లలకు ఏ గ్రంథాలనుండీ భాగాలను నేర్పాలి అనేది ఆ పుస్తకాలు వ్రాసే వారికి నేర్పడం కోసం మాత్రమే. పిల్లలకి మంచి నడవడిక నేర్పడం ఒక ఎత్తు, మంచి భాష నేర్పడం ఒక ఎత్తు. ఆ రెండిటినీ సమన్వయం చేస్తూ మొత్తం సాహిత్యం నుండీ ఏడు పద్య భాగాలూ, ఏడు గద్య భాగాలూ ఎంచుకోవడం చాలా కష్టం. కానీ అలా చెయ్యగలిగిన నాడే, పిల్లలకి పాఠాలు నేర్చుకోవాలని కానీ, గురువులకి పాఠాలు నేర్పాలని కానీ వుండేది. అయితే ఒక విషయం మంచి నడవడిక నేర్పే పాఠాలను పాఠ్యగ్రంథాలుగా తను తయారు చెయ్యగలడు కానీ దానిని ఎంతవరకూ ప్రజలు ఆదరిస్తారు? అసలు తమ పిల్లలకు తెలుగే అక్కరలేదనుకొనే తల్లిదండ్రులు, తమకు తెలుగు రాదనుకొని చెప్పుకోడమే గొప్ప అనుకొనే విద్యార్థులు, ఇంగ్లీషు నేర్చుకొని, ఇంగ్లీషువారి అలవాట్లను నేర్చుకొంటే తప్పు తమకు గౌరవం లేదనుకొనే ఉపాధ్యాయులు ఆ పుస్తకాన్ని ఆదరిస్తారా? ఏమో..! ఆదరించకపోవచ్చు. కానీ అది తన జీవితాకాంక్ష. ఆంధ్రా యూనివర్శిటీలో తెలుగు విభాగంలో ఆచార్యునిగా పని చేసినన్నాళ్ళు తనకా అవకాశం కల్గుతుందేమోనని ఎదురు చూసాడు. తనంతట తానుగా ప్రయత్నించడం గానీ, మంత్రుల రికమెండేషన్ కోసం ప్రయత్నించడం కానీ యిష్టం లేదు తనకి. తను వేరేగా ప్రచురించుకోగల్గిన స్తోమత ప్రస్తుతం తనకి వున్నప్పటికీ, తనా పని చెయ్యదల్చుకోలేదు. ఎందుకంటే గవర్నమెంట్ పుస్తకాలే రికగ్నైజ్‌డ్ స్కూళ్ళలో చదివించాలని ఒక రూలు. అంతేకాకుండా అందరి బాగు కోరవల్సిన ప్రభుత్వానికే ఆ పుస్తకాన్ని బాగు చెయ్యవచ్చుని ఆలోచనే లేనప్పుడు, ఏదో ఒక పాఠశాలకు ఎందుకుంటుంది? అంతగా రూల్సును అతిక్రమించి వారు ఈ పుస్తకాన్ని పాఠ్య గ్రంథంగా తీసుకొన్నా..తన నుండీ ఏదో ఆశించే చేస్తారు. కాబట్టే ఆ ఆలోచనకి స్వస్తి చెప్పాడు. తను చెయ్యవల్సిన పనిని చెయ్యలేకపోయానన్న బాధ, చెయ్యలేకపోవడాన్ని తన చేతకానితనమని భావించి ఆ పుస్తక రచయితల్ని తిట్టుకోవడం మినహా మరేం చెయ్యలేకపోతున్నాడు పరంధామయ్య.



★ ★ ★

అనూహ్య మధ్యాహ్నం స్కూల్ నుండీ వస్తూ వుంటే పోస్ట్‌మేన్ ఎదురై చేతిలో కవరు పెట్టి వెళ్ళిపోయాడు. చూస్తూనే-

''తాతగారూ! మీకేదో ఉత్తరం వచ్చింది'' అంటూ తాతగారి చేతికిచ్చి హడావుడిగా తను బట్టలు

ఆనన్ద్

మార్చుకోవడంలో పడిపోయింది అనూహ్య.

తనకి ఉత్తరం అదీ ఏదో ఆఫీస్ నుండీ? ఆశ్చర్య పోతూ అందుకొన్నాడు పరంధామయ్య. ఖచ్చితంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండే అనుకొంటూ ఓపెన్ చేసిన పరంధామయ్య ఆశ్చర్యంతో ఒక్క నిముషం తలమునకలయ్యాడు. తను నమ్మలేని నిజం. తన సర్వీస్‌లో కూడా తనని గుర్తించని ప్రభుత్వం యిప్పుడు తన పాండిత్యాన్ని గుర్తించింది. తనకో గురుతరమైన కార్యాన్ని అప్పగించింది. అది తన జీవితాశయం అనుకొని చెయ్యలేకపోయానని ప్రతీరోజూ బాధపడే విషయం. ఈరోజు అనుకోని విధంగా తనకా అవకాశం వచ్చింది. ఎనిమిదో తరగతి తెలుగు పాఠ్యగ్రంధాన్ని తనని వ్రాయమంటూ గవర్నమెంట్ వారి ఉత్తర్వు. తన జీవితం ధన్యమైపోయిందనుకొన్నాడు పరంధామయ్య.

ఇంటిల్లిపాదికీ..మనిషి కనిపిస్తే చాలు. తన రచనా ప్రణాళికని వివరించడం..అది పూర్తి చెయ్యడం ఎంత కష్టమో తెలియజెయ్యడం. దానితోనే రెండు రోజులు గడిచిపోయింది. మహాసాగరంలాంటి తెలుగు సాహిత్యాన్ని పూర్తిగా గుర్తుచేసుకొని అందులో పిల్లల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరిచేసి, భాషను చక్కగా ప్రయోగించిన గ్రంథ భాగాలను ఎంపిక చెయ్యడం అంత సులువు కాదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తనకు నెలరోజుల కాలాన్ని కేటాయించారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో సంపాదక వర్గం సమావేశం. ఆ పుస్తకంపై విమర్శ జరుగుతుంది. అందులో ప్రతీ పాఠ్యాంశాన్ని తను సమర్థించుకోగలిగితే నిలుస్తుంది. లేకుంటే ఆ పాఠం బదులు మరో పాఠాన్ని ఎంచాల్సి వుంటుంది.

తను తన జీవితకాలంలో ప్లాన్ చేసుకొన్న పాఠ్యాంశాలని మరోసారి నెమరు వేసుకొంటున్నాడు. మొట్టమొదట తనకు నచ్చిన అంశం తన అభిమాన కవి పోతన ప్రహ్లాదోపాఖ్యానం భాష, భావానికి..భావం..చిన్నపిల్లలకు అర్థమయ్యే భాష బాగుంటుంది. ఇలా ఆలోచనల్లో పద్యాలుగు పాఠాలు, ఒక్కొక్క కావ్యం తీసుకోవడం అందులో పాఠ్యాంశంగా వుంచాల్సిన గ్రంథాంశాన్ని వ్రాసుకొంటూ వుంటే-

''నాన్నగారూ! ఇంకా అలా ఎంత కాలం వ్రాసుకొంటారు. దాన్నిలా యివ్వండి. జిరాక్స్ తీయించుకొస్తాను'' అన్నాడు కొడుకు సుధాకర్.

''ఒరేయ్ సుధా! అచ్చు పుస్తకాలలో తప్పులుండే అవకాశం ఎక్కువ. ఎందుకంటే కంపోజ్ చేసేవాళ్ళు, ఆ ప్రూఫ్ చూసేవాళ్ళు అంతంత మాత్రంగా చదువుకొని వుంటారు. మనం వ్రాస్తే తప్పులు లేకుండా వుంటుంది. అప్పుడు ప్రూఫ్ రీడింగ్ జాగ్రత్తగా చేస్తే పిల్లలు తప్పులు నేర్చుకోనక్కరలేదు.''

'నిజమే అప్పించింది సుధాకర్‌కి. కానీ తనంత ఆలోచించలేదు. ఎంతైనా పాతకాలం బుర్ర పాతకాలందే..గట్టిది' అనుకున్నాడు.

ఎంతో కష్టపడి తనకిచ్చిన గడువుకి ఓ ఐదురోజుల ముందే ఏడు పద్య భాగాలనీ, ఏడు గద్య భాగాలనీ, ఎంపిక చేసాడు పరంధామయ్య. అంతా అయిపోయిన తర్వాత అందంగా దానికో కవరు పేజీ...పైన పూర్ణకలశం, రచయితగా తన పేరు, సంపాదక వర్గం పేరు, క్రింద ఎకాడమీ చిరునామా, అందంగా తయారుచేసి ఆ పుస్తకానికి 20 కాపీలు తయారుచేయించి ఒక్కొక్కటి చక్కగా ఫైల్ చేసి తీసుకెళ్తున్నాడు హైదరాబాద్.

★ ★ ★

తెలుగు అకాడమీలో పరంధామయ్య వ్రాసిన ఎనిమిదో తరగతి తెలుగు వాచకం మీద చర్చ ప్రారంభం అయ్యింది. సంపాదకవర్గానికి అధ్యక్షుడు విశ్వనాథం. ఆయనా, ఆయనతో పాటూ మరో ఏడుగురు సభ్యులు. ప్రతీవారికీ ఒక్కొక్క ప్రతిని అందించాడు పరంధామయ్య. ముందురోజు సాధారణ విషయాలను పరిశీలించి, ఇప్పుడే ప్రయాణం చేసొచ్చామని కొందరూ, మిగతా కార్యకలాపాలను చూడాలని కొందరూ జారుకొంటే పరంధామయ్య, విశ్వనాధం మిగిలారు కాన్ఫరెన్స్ హాల్‌లో.

''మీరేం వర్రీ అవకండి పరంధామయ్యగారు! వీళ్ళందరూ బిజీ మనుషులే! అందుకేగా వారం రోజులు టైమిచ్చాం. ఈరోజు రాత్రి అందరూ ఆ పుస్తకం చూస్తారులెండి. రేపు సావధానంగా మాట్లాడొచ్చు'' అంటూ హడావుడిగా తన పని చూసుకొందుకు వెళ్ళిపోయాడు విశ్వనాధ్.

నిరుత్సాహంగా గెస్ట్‌హౌస్ దారిపట్టాడు పరంధామయ్య!

★ ★ ★

ప్రతీరోజూ అంత నిరుత్సాహంగానే సాగుతోంది పరంధామయ్య బ్రతుకు హైదరాబాదులో. రాత్రల్లా పుస్తకాన్ని చూసుకోవడం, ఏయే పాయింట్లు తను తిరిగి చెప్పాల్సి వస్తుందో చూసుకోవడం. ఉదయం కాన్ఫరెన్స్ హాలులో..ఒకళ్ళూ, ఇద్దరూ..మనుష్యులు కన్పించడం, కన్పించిన వాళ్ళు కూడా అందర్నీ రానివ్వండి..అప్పుడు మాద్దాం అనడం, మధ్యాహ్నం భోజనం వేళకు అందరు సభ్యులూ కన్పించడం,



## సూదంటురాళ్ళు

అందాలభామల చూపుల బాణాలు యువతరం గుండెల్ని గుచ్చేస్తాయి. అందునా ఇద్దరు ముద్దుగుమ్మలు నటించే చిత్రం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బాలకృష్ణ హీరోగా పివిఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న కొత్తచిత్రంలో కత్రినా కైఫ్, ఛార్మిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. జయంత్ దర్శకత్వం, బాలకృష్ణ ఇమేజ్, కత్రినా, ఛార్మిల అందాలు ఈ చిత్రాన్ని సూపర్‌హిట్ చేస్తాయంటున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇద్దరు హీరోయిన్స్‌కి మంచి అవకాశాల్ని తెచ్చిపెడుతుందేమో చూడాలి మరి!

ఇలా అయిపోయింది. రెండు రోజులు, మూడు రోజులు యిలా గడిచిపోతూ వుంటే పరంధామయ్య తన చిరాకును దాచుకోలేక విశ్వనాథం ముందు ప్రదర్శించాడు. దాంతో విశ్వనాథానికి బాధ్యత గుర్తుకొచ్చి ఎలాగైనా రేపు చర్చ జరగాలని అందరు సభ్యులకీ గట్టిగా చెప్పాడు.

ఎంతో కష్టం మీద సంపాదకవర్గం అంతా హాలులో చేరేసరికి పదకొండున్నర అయింది. పరంధామయ్య తను ఎంపిక చేసిన కావ్య భాగాలను వివరించి, అవి ఎందుకు ఎంపిక చేసాడో దానివల్ల విద్యార్థుల నైతిక విలువలు, భాషా స్వచ్ఛత, భావజాలం ఎలా పెరుగుతాయో వివరించాడు. అంతా అయ్యేసరికి ఒంటి గంట. అందరూ భోజనానికి బైల్దేరబోతూ వుంటే ఇక్కడినుండీ జారుకొంటే మళ్ళీ దొరకదనే వుద్దేశ్యంతో విశ్వనాథం వర్కింగ్ లంచ్‌ని ఎవరి టేబుల్ దగ్గరే వారికి అందేటట్లు చేసాడు. అయినా సావధానంగా రెండు గంటలు భోజనాల కోలాహలంతో గడిపి సిగరెట్లు, కిళ్ళీలు అయ్యాక నెమ్మదిగా మూడింటికి అంతా హాలులో చేరారు.

నిద్రలో వున్న సభ్యులకందరికీ మేల్కొలుపు పాడుతున్నట్లుగా విశ్వనాథం- ''డియర్ ఫ్రెండ్స్! ప్రస్తుతం మీమీ వ్యాఖ్యలు. ఈ పుస్తకం మీదా లేదా ఏదైనా పాఠం మీద వెయ్యొచ్చు'' అని సభ్యులవైపు చిరునవ్వులు చిందించాడు.

''మిస్టర్ పరంధామయ్య! మీ పుస్తకం ఓవరాల్‌గా వోల్డ్ లిటరేచర్‌ని మాత్రమే కవర్ చేసింది. ప్రస్తుతం మన సాహిత్యంలో ప్రారంభమైన ఫెమినిజమ్, దళిత కవిత్వం, ముస్లిం కవిత్వం వీటికి మీరు ప్రాధాన్యత నివ్వలేదు. నేను సంపాదకవర్గంలో ఉండి కూడా ఫెమినిజమ్ మీద పాఠం లేదంటే అందరూ అది నా అసమర్థతగా భావిస్తారు'' అంది హేమలత గట్టిగా.

''మేడమ్! ఇందులో ఆధునిక సాహిత్యానికి స్థానం లేకపోలేదు. శ్రీ శ్రీ శైశవగీతి, గద్యభాగంలో చిన్నయసూరి మిత్రలాభం ఉన్నాయి''

''చిన్నయసూరి ఆధునిక కవి అని మీరనుకొంటే సరిపోదు. పోతన టైంకి పోతన కూడా ఆధునిక కవే. ఆధునిక సాహిత్యంలో ముఖ్యంగా ఫెమినిజమ్ లేకపోతే ఎలాగ?''

''మేడమ్! పిల్లలు ఎనిమిదో తరగతి విద్యార్థులు. వాళ్ళకి మనం మంచి అలవాట్లు, మంచి భాష, క్రమశిక్షణని అలవాటు చెయ్యగలిగే పాఠ్యాంశాలు పెట్టడం అవసరం. అంతేకానీ ఈ పుస్తకం ఇన్ని ఇజాలను కవర్ చేసిందా లేదా అన్నది అనవసరం అనుకొంటాను'' అన్నాడు చిరాగ్గా పరంధామయ్య.

''విశ్వనాథంగారూ! ఆయన అర్థం చేసుకోవడం లేదు. అందులో ఏది తీసేస్తారో నాకు తెలియదు 'ఎన్నాళ్ళీ మొగుళ్ళ హయాం' అని శ్యామలా తాంబేగారి ఈ కవితని పెట్టండి'' అంటూ తన ఫైల్ ఫోల్డర్ లోంచి ఒక జిరాక్స్ కాపీ యిచ్చింది.

''పరంధామయ్యగారూ! మనం కూడా కొంత మోడర్నైజ్ అవ్వాలండీ. కొత్త సాహిత్యాన్ని వదిలేస్తే ఎలాగ?'' అంటూ ఆ కాగితం పరంధామయ్య చేతిలో పెట్టాడు విశ్వనాథం.

''విశ్వనాథంగారూ! మీరైనా కొంచెం ఆలోచించండి. సాహిత్యానికి భావం ముఖ్యం. శ్యామలా తాంబేగారి భావాలు చాలా తీవ్రమైనవి. కానీ ఆమె భాష మరాఠీ. మనం భావ తీవ్రతను బట్టీ ఆమెను మంచి కవయిత్రిని చేసాం. కానీ పిల్లలకు చెప్పడానికి భావ తీవ్రత కన్నా భాషా పటుత్వం అవసరం. అందువల్ల ఈమె కాక మరో కవయిత్రినైనా చెప్తే బాగుంటుందేమో..!''

''వాట్ డు యు మీన్ పరంధామయ్యగారూ! మీరు తాంబే సాహిత్యాన్ని ఆక్షేపిస్తున్నారా!'' అంటూ కొంగు బిగించి కొలువుకూటాన్ని రణకూటంగా మార్చబోయింది హేమలత. దాంతో భయపడి తగ్గాడు పరంధామయ్య. విశ్వనాథానికి మధ్యలో దూరక తప్పలేదు.

## గడసరి బిపాషా

**తారలు కొన్ని విషయాల్లో రాజీధోరణిని అలవర్చుకుంటారు. రోజురోజుకీ సినిమాలు తగ్గిపోతున్న తరుణంలో తారలు తమ రెమ్యూనరేషన్‌ని తగ్గించుకోవాలని అంతా అంటున్నారు. ఇదిలా ఉంటే పోటీ పెరుగుతుండడం వల్ల తారలు కొన్ని సీన్స్‌లో నటించడానికి, వెరైటీ పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉండాలంటోంది బెంగాలీ రసగుల్లా బిపాషాబసు. 'అవును. ఈరోజుల్లో సినిమా ఛాన్స్‌లు చాలా తక్కువగా వస్తున్నాయి. టీవీ ప్రభావం పెరిగింది. అందువల్ల పాతితోషికం గురించి మడి కట్టుకు కూర్చుంటే అన్నీ వదులుకోవాల్సిందే' అంటోంది బిపాషా.**



''శ్రీ శ్రీ శైశవగీతిలో పిల్లలు నేర్చుకోవల్సింది ఏముందిలెండి. అది తీసేసి 'ఎన్నాళ్ళీ మొగుళ్ళ హయాం' పెట్టండీ''

ఇంకేం చెయ్యలేక మనసులో తిట్టుకొంటూ ఒప్పుకొన్న పరంధామయ్య- ''పోనీ ఇది చేత్తో వ్రాసియిస్తే బాగుణ్ణు కదా!'' అన్నాడు.

''చేత్తో వ్రాస్తే తప్పులొస్తాయిలెండి.. జిరాక్స్ మంచిది కదా! ఒక రూపాయి పోతే పోయింది గానీ..!'' అన్నాడు విశ్వనాథం.

ఆ ఆలోచనకే ఆశ్చర్యపోయాడు పరంధామయ్య. విజయగర్వంతో ఒక్కసారి కళ్ళెగరేసింది హేమలత.

''అంతటితో అయిపోయిందనుకోకండి. ఒక దళిత కవుల పాఠం పెట్టాలి'' అన్నాడు శంకర్రావు.

''మళ్ళీ అసలు విషయం మర్చిపోతున్నారు. మనం వ్రాస్తున్నది ఎనిమిదో తరగతి పుస్తకం. ఆ పిల్లలకి భాష గురించీ, మంచి నడవడిక గురించి చెప్పే పాఠాలు వుండాలి కానీ, దళితులు, అగ్ర జాతులు అని నేర్పాల్సిన అవసరం ఉందంటారా? వాళ్ళు పెద్దైన తర్వాత ఆ వివక్ష అప్పుడు కూడా వుంటే వాళ్ళే పోరాడతారు. దానికోసం మనం ముందుగా వాళ్ళని మనుష్యుల్లో కొందరు దళితులుంటారు కొందరు వాళ్ళని అణగద్రొక్కుతూ వుంటారు అని నేర్పక్కరలేదనుకొంటా!'' అన్నాడు.

''అగ్ర కులాల డామినేషన్ ఈ కమిటీలో ఎక్కువగా ఉన్నట్లుంది. నేను దళిత కమీషన్‌కు

రిపోర్ట్ చెయ్యాల్సుంటుంది మీరు దళిత కవితను ఇందులో చేర్చకపోతే..'' అన్నాడు శంకర్రావు.

ఆ మాటతో ఉలిక్కిపడ్డాడు విశ్వనాథం. ఎలాగైనా ఈ సమస్యని తాను పరిష్కరించకపోతే తనకింక కమిటీలో స్థానం వుండదు అని భయపడి-

''శంకర్రావుగారూ! మీరు తెచ్చిన ఆ కవిత యిలా యివ్వండి నేను చూస్తాను'' అని తీసుకొని-

''పరంధామయ్యగారూ! 'కాశీ ఖండమయః పిండం' అన్నారు కదండీ. ఆ కాశీ ఖండంలోని ఆ ఘట్టం ఎందుకు? అది తీసేసి దీన్ని పెట్టండి'' అన్నాడు కొంచెం కటువుగా.

తప్పక అందుకొన్న పరంధామయ్య శ్రీనాధునికి మనసులో క్షమార్పణలు చెప్పుకొన్నాడు.

''పరంధామయ్యగారూ! మరొక విషయం మరిచిపోయారు'' అంటున్న జగన్ వైపు గుడ్లప్పగించి చూసాడు పరంధామయ్య.

''ప్రస్తుతం ప్రపంచాన్ని రాజ్యమేలుతున్న సినిమా సాహిత్యం నుండీ కూడా ఒక గీతం పెడితే బాగుండేది'' తనకు మిగిలిన సాహిత్యాల మీద అవగాహన లేదనే విషయం తెలియనీయకుండా.

''సినిమా సాహిత్యంలోని పాటలను పెట్టడం వల్ల చాలా ఇబ్బందులను ఎదుర్కోవల్సి వస్తుందండీ. దీనిలో అన్ని పదాలకు అర్థాలు చెప్పడం కష్టం. కొన్ని పదాలకు అర్థాలు బాహాటంగా చెప్పలేము. కొన్నిటికి ఉండనే వుండవు'' అన్నాడు వెటకారంగా.

''చూడండీ! బూతులేని పద్యం ఒక్కటి చూపించండి నాకు. మీలాంటి ఛాందసులు సినిమాని సాహిత్యం అని ఒప్పుకోరు గదా!'' అని దబాయించాడు.

విశ్వనాథం మధ్యలో దూరడంతో కమిటీ హాలులో కత్తులను సన్లై చెయ్యాల్సిన అవసరం తప్పింది.

ఇంకేం చెయ్యలేక ''అయితే ఏ పాట పెట్టమంటారు. అది కూడా మీరే చెప్పెయ్యండి''

'నా వయసే పాదరసం..నేనసలే చిన్నరసం
నా పెదవే ద్రాక్ష రసం..నా నడుమే నాగస్వరం
నా పేరే కాంచనమాలా..నా వయసే గరం మసాలా..
తందాన తాన అంటూ మోగనీ తబలా..'

''ఇంతకీ అదెందులోదండీ బాబూ!'' అన్నాడు పరంధామయ్య.

''అది కూడా తెలియదా! శంకర్‌దాదా ఎం.బి.బి.ఎస్.లోది'' అన్నాడు జగన్ మీ జన్మ వేస్టన్నట్టు.


'దేవుడా! నాకెందుకీ శిక్ష' అని మనస్సులో దేవుడ్ని తల్చుకొని జగన్ అందించిన రూపాయి పాటల పుస్తకం అందుకొన్నాడు పరంధామయ్య.

సాయంత్రం ఆరవుతోంది. అందరూ బైల్దేరడాన్కి సిద్ధపడిపోయారు. మరేం చెయ్యడానికి లేక తనూ బైల్దేరాడు పరంధామయ్య.

★ ★ ★

అలా రోజూ ఒకటీ రెండు పాఠాలు మారిపోయి కొత్తవి వస్తున్నాయి. పరంధామయ్య మరేం చెయ్యలేక తను 40 ఏళ్ళుగా ఎంచుకొన్న పాఠాలనన్నింటినీ పక్కన పెట్టి, కొత్త పాఠాలకి తన పుస్తకంలో చోటిస్తున్నాడు. ఎంతో కష్టంమీద పోతన భాగవతంలోని ప్రహ్లాదోపాఖ్యానంలోని పద్యాలను మాత్రం రక్షించుకొంటూ వచ్చాడు. ఇంక మిగిలింది అదొక్కటే. మిగిలినవన్నీ కొత్తసాహిత్య ప్రవాహంలో కొట్టుకుపోయాయి.

ఈరోజు కమిటీ తన రికమెండేషన్స్ యివ్వాల్సిన రోజు. పరంధామయ్య తన దగ్గరున్న కొత్తగా తయారుచేసిన ఎనిమిదవ తరగతి తెలుగు పుస్తకాన్ని జాగ్రత్తగా పట్టుకొని వస్తున్నాడు. కనీసం ఒక్క పాఠమైనా



## దటీజ్ బిగ్ 'బి'

బాలీవుడ్‌లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న నటుడు అమితాబ్‌బచ్చన్. చాలాకాలం తర్వాత తన వయసుని పక్కన పెట్టి తన ప్రతిభకి మెరుగుపెట్టే పాత్రని ఎంచుకున్నాడీయన. రాంగోపాల్‌వర్మ 'సర్కార్' చిత్రంలో అమితాబ్ విశ్వరూపం ప్రదర్శించాదంటున్నారు. కొత్తదనంతో కూడిన పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌కి తగ్గట్టుగా ఆయన నటన కూడా డిఫరెంట్‌గా ఉందంటున్నారు. ఈ సినిమా రిలీజ్‌కి ముందు నుంచీ 'సర్కార్ తప్పకుండా పెద్దహిట్ అవుతుంది' అని తన ధీమాని వ్యక్తం చేస్తూ వస్తున్నాడు అమితాబ్.

తనను కొన్నది వుందని సంతోషించాడు. కానీ ఆ సంతృప్తి ఎంతోసేపుండదని ఆయనకి తెలియదు.

రోజూలాగే పదకొండున్నరకి చర్చ ప్రారంభమైంది. అందరూ ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు. వెళ్ళిపోయే హడావుడి. సంతకం పెట్టేస్తే అయిపోతుంది. అందరూ రాగానే విశ్వనాథం-

''వెల్‌కం ఫ్రెండ్స్! ఇవాళ మనం చెప్పిన మార్పులతో ఈ పుస్తకానికి ఆమోద ముద్ర వెయ్యాలి. పరంధామయ్యగారు ఆల్రెడీ మన సూచనలమేరకు అన్నీ సరిచేసారు. నేనొక్క సవరణ చెయ్యబోతున్నాను. పరంధామయ్యగారూ! ఈ కవితని కూడా మన పుస్తకంలో వెయ్యాలండీ!'' ముందుకి తోసాడో కాగితాన్ని.

గుండె గతుక్కుమంటూంటే ''ఇదేంటి సార్..! ఇదెవరిది?''

''ఇది కనకారావుగారిది''

''ఆయనెవరండీ?''

''ప్రతీ ఆధునిక కవి మీకు తెలియాలని రూలెక్కడుందండీ!''

''ఆ...'' ఈసారి ఆశ్చర్యపోవడం పరంధామయ్య వంతైంది.

''సరేలెండి! ఏ సంకలనంలోనిది?''

''అదింకా ప్రింటవలేదండీ. మనమే ప్రింట్ చేస్తున్నాం''

ఒళ్ళు మండిపోయింది పరంధామయ్యకి.

''మనమేం వారపత్రిక సంపాదకీయం చెయ్యడం లేదండీ..అలాంటి కవితల్ని ఎలా వేస్తాం?''

''వెయ్యక చస్తామేంటయ్యా! అది ముఖ్యమంత్రిగారి బావమరిది వ్రాసాడు. వెయ్యకపోతే మన పుస్తకంతోపాటూ మన బ్రతుకులూ గోవిందా!''

''విశ్వనాథంగారూ! మరోసారి ఆలోచించండి. దాన్ని చిన్నిపాపల మీద రుద్దడం ఏం బాగోలేదండీ..అయినా అది వేసుకొందుకి మన పుస్తకంలో ఖాళీ లేదండీ''

''అదేంటీ..ఆ..! భాగవతం ఎందుకండీ! ప్రహ్లాదుడిలాగా పిల్లలందరూ తండ్రిని ఎదిరిస్తే...అది తీసెయ్యండి''

ఏ పాఠం తీసేసినా కాదని వాదించే మనుష్యులున్నారు. పోతన ఏకాకి. ఆయన్ని సపోర్టు చెయ్యడానికి ఎవరూ లేరు. ఈ వారం రోజులూ వాదించి..వాదించి తన శక్తి కూడా సన్నగిల్లిపోయింది. ఇంకేం మాట్లాడకుండా దాన్ని అందుకొన్నాడు. పోతనని మనసులోనే వేడుకొంటూ ఆ పాఠం పక్కన పెట్టేసాడు. పుస్తకం తయారైపోయింది. దానిని ఒప్పుకొంటూ అందరూ సంతకాలు పెట్టేసారు. సంతకం పెట్టడం యిష్టం లేకపోయినా తప్పక పెట్టాడు పరంధామయ్య. తనకు మిగిలింది కవరు పేజీ...కంఠశోష మాత్రమే. ఈసురోమంటూ తనని తనే తిట్టుకొంటూ విశాఖపట్నం చేరాడు పరంధామయ్య.

☆